సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :69,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, శుక్రవారం 27- 03 - 2026



రిపోర్టర్లు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విశ్వసనీయంగా నడుపబడుతున్న
పత్రికకు జిల్లాల వారిగా స్టాఫర్లు, మండలాల వారిగా
రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత)
సంప్రదించవలసిన సెల్ నెంబర్
9346255044
9966555449
హంస కలం వార్త


## మతం మారితే ఎస్సీ, ఎస్టీ హోదా రద్దు..

మత మార్పిడి తర్వాత కూడా పాత కుల హోదాను కొనసాగించడం రాజ్యాంగ విరుద్ధం

రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎస్సీ హోదా అనేది కేవలం హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతాలకు చెందిన వారికే వర్తిస్తుంది



ఢిల్లీ: షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ) లేదా షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) చెందిన వారు క్రైస్తవం, ఇస్లాం వంటి ఇతర మతాల్లోకి మారితే, వారికి రాజ్యాంగబద్ధంగా లభించే కుల హోదా, రిజర్వేషన్ ప్రయోజనాలు వర్తించవని

## 'జల్ జీవన్ మిషన్ 2.0పై కేంద్రంతో ఏపీ ప్రభుత్వం ఎంఓయూ... ఎన్నికల హామీల్లో ఇది కూడా ఒకటన్న చంద్రబాబు



2028 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 'హర్ ఘర్ జల్' (ప్రతి ఇంటికి కుళాయి నీరు) లక్ష్యం

ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటి

గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం

## అంబోతుల కొట్లాటలో సామాన్యులే బలి: కేటీఆర్

రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ సిలిండర్ల కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది



అంతర్జాతీయ పరిణామాల సాకుతో సామాన్యులకు సిలిండర్లు దొరకకుండా చేస్తున్నారు



## మాట ఇచ్చాం... మార్పు తెచ్చాం


### సీఎం చంద్రబాబు

- ఉత్తరాంధ్ర భవిష్యత్‌కు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఓ దిక్సూచి
- డబుల్ ఇంజన్ సర్కారుతోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ సాధ్యం
- ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రతీ రంగంలో, ప్రతీ ప్రాంతంలో మార్పు తెచ్చి చూపిస్తున్నాం

# హైదరాబాద్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్

## మెరుగైన వసతులు ఏర్పాటు చేసి తరలిస్తాం

- మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు పునరావాసం కల్పిస్తాం: సీఎం రేవంత్
- ఉసిగొల్పే వాళ్ల ఉచ్చులో పడొద్దు.. పార్టీలు అపోహలు సృష్టించకూడదు
- మీరు సలహాలు ఇస్తే తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాం..
- అందరం కలిసి హైదరాబాద్‌ను అద్భుతంగా అభివృద్ధి చేసుకుందాం



హైదరాబాద్: ఎంతో ఘన చరిత్ర ఉన్న హైదరాబాద్‌లో మానవ తప్పిదాలతో సమస్యలు వస్తున్నాయి. నగరంలో వాహనాల సంఖ్య పెరిగింది. అందుకు తగ్గట్టుగా పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. సికింద్రాబాద్, చర్లపల్లి రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేశాం. తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అని మూడు జోన్లుగా మిగతా..2లో



## అమెరికా మా షరతులకు అంగీకరిస్తేనే యుద్ధం ఆగుతుంది: ఇరాన్

- అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల విషయంలో కీలక పరిణామం
- అమెరికా మెత్తబడినప్పటికీ ఇరాన్ మాత్రం తన వైఖరిని స్పష్టం

# అగ్నిప్రమాదాల వెనుక కుట్ర?

## సీఎం చంద్రబాబు వ్యక్తం చేసిన ప్రధాన సందేహాలు

- ప్రమాదమా లేక ఎవరైనా కావాలని చేస్తున్న కుట్రనా అనే కోణంలో సమగ్ర విచారణ జరపాలి
- గత కొద్ది రోజులుగా మూడు సార్లు ఇలాంటి ప్రమాదాలు జరగడం యాదృచ్ఛికం కాదు
- రాయపూడి ఘటనపై సీఎం చంద్రబాబు హైలెవల్ రివ్యూ!
- రాజధాని ప్రాంతంలో సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేసేలా ఈ భేటీలో కీలక నిర్ణయాలు



అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగవంతం అవుతున్న తరుణంలో, వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు ప్రభుత్వానికి సవాల్‌గా మారాయి. రాయపూడిలోని హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ ప్రాంతంలో మేఘా సంస్థకు చెందిన భారీ ప్లాస్టిక్ పైపులు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనపై సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... మిగతా..2లో



## ఆర్టీటీ సేవలపై మంత్రి లోకేశ్ కీలక ప్రకటన

- (ఆర్టీటీ) సేవలు ఇకపై నిరంతరాయంగా కొనసాగనున్నాయి
- ఆర్టీటీకి విదేశీ విరాళాల స్వీకరణకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి
- పేదల ఇళ్ల నిర్మాణం, నిరుపేద పిల్లల చదువు, ఉపాధి, వైద్యం వంటి రంగాల్లో ఆర్టీటీ చేస్తున్న కృషిని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలకు వివరించాం
- ప్రజల ఆకాంక్షను నెరవేర్చినందుకు ప్రధాని మోదీకి, హోంమంత్రి అమిత్ షాతో పాటు కేంద్ర ప్రభుత్వ అధికారులకు లోకేశ్ కృతజ్ఞతలు



## ఎల్బీనగర్-హయత్‌నగర్ ఎలివేటెడ్ కారిడార్..

### మంత్రి కోమటిరెడ్డి స్పష్టత

- హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉంది
- తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం
- ఎల్బీనగర్ దాటిన తర్వాత పనామా వద్ద ఫ్లైఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ధన్యవాదాలు

## మోదీ నిర్ణయాధికారంపై ట్రంప్ కు కూడా అవగాహన ఉంది

### రాహుల్ గాంధీ వ్యంగ్యం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు

జాతీయ ప్రయోజనాలకు బదులుగా అది ప్రధాని "వ్యక్తిగత విదేశాంగ విధానం"గా మారిపోయింది

'ప్రధాని రాజీపడితే, మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్లే. ఈ విషయం అందరికీ స్పష్టంగా కనిపిస్తోంది"



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భారతదేశ విదేశాంగ విధానం పూర్తిగా బలహీనపడిందని, జాతీయ ప్రయోజనాలకు బదులుగా అది ప్రధాని "వ్యక్తిగత విదేశాంగ విధానం"గా మారిపోయిందని మిగతా..2లో

## పశ్చిమాసియా పరిస్థితులు... రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రకటన

### ఆయా దేశాల్లో చిక్కుకున్న మనవారిని సురక్షితంగా తీసుకువచ్చాం

- అక్కడ యుద్ధం జరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక సమస్యలు వస్తున్నాయి
- ఇంధన సంక్షోభానికి దారితీసిందని ఆందోళన వ్యక్తం
- ప్రస్తుతం మనకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయి



ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆయా దేశాల్లో చిక్కుకున్న మనవారిని సురక్షితంగా తీసుకువచ్చామని తెలిపారు. మిగతా..2లో

## బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను సిగ్గులేకుండా వారి ఖాతాలో వేసుకుంటున్నారు

- ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక దానికి పాతరేశారు
- తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను నయవంచన చేశారు
- ఇచ్చిన హామీల అమలు కోసం విద్యార్థులు అసెంబ్లీని ముట్టడించాల్సిన దుస్థితిని కల్పించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుపడాలి



హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గులేకుండా తమ ఖాతాలో వేసుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక దానికి పాతరేశారని మండిపడ్డారు. తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను నయవంచన చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మిగతా..2లో

### తప్పుడు కేసులు పెరిగిపోతున్నాయి...
## కేంద్ర, రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు

ఢిల్లీ: దేశవ్యాప్తంగా క్రిమినల్ న్యాయ వ్యవస్థలో పెరుగుతున్న తప్పుడు ఫిర్యాదులు, కల్పిత ఆరోపణలు, నకిలీ సాక్ష్యాల సమస్యపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ అంశంపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం.. న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై విచారణ జరిపి ఈ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసులో తదుపరి విచారణ మే 11న జరిగే అవకాశం ఉంది. భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), 2023లోని సెక్షన్లు 215, 379లను ఉన్నది ఉన్నట్లుగా అన్వయించడం వల్ల పలు శిక్షాస్మృతి నిబంధనలు నీరుగారిపోతున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనివల్ల కొందరు వ్యక్తులు పోలీస్ స్టేషన్లను తప్పుడు ఎఫ్ఐఆర్‌లతో, కోర్టులను తప్పుడు కేసులతో ముంచెత్తుతున్నారని ఆరోపించారు. ప్రస్తుత చట్టాల ప్రకారం తప్పుడు కేసుల బాధితులు నేరుగా న్యాయపోరాటం చేసేందుకు కోర్టు నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి కావడం, జవాబుదారీతనానికి ఇది అడ్డంకిగా మారిందని పిటిషనర్ వాదించారు. తప్పుడు కేసుల బెదిరింపుల వల్ల అమాయకులు తీవ్రంగా నష్టపోతున్నారని, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని పిటిషన్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ఫతేపూర్ జిల్లాలో ఒక కుటుంబం తప్పుడు కేసుల బెదిరింపులతో ఆత్మహత్య చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో, తప్పుడు కేసుల బాధితులు నేరుగా కోర్టు అనుమతితో ఫిర్యాదు చేసేలా బీఎన్ఎస్ఎస్ చట్టంలోని నిబంధనలకు సరైన భాష్యం చెప్పాలని పిటిషనర్ కోరారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా అడ్డుకోవాలని, అమాయక పౌరులను కాపాడేందుకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### పశ్చిమాసియా సంక్షోభం...
## పాకిస్థాన్ మధ్యవర్తిత్వం అంతా వట్టిదేనా..!

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలను చల్లార్చేందుకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహిస్తోందంటూ వస్తున్న వార్తలను రాజకీయ విశ్లేషకుడు తెహసీన్ పూనావాలా తీవ్రంగా ఖండించారు. ఇదంతా పూర్తిగా 'ఫేక్ న్యూస్' అని ఆయన కొట్టిపారేశారు. ఇలాంటి నిరాధార వార్తలను ఎవరూ నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంపై ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ, "పాకిస్థాన్ మధ్యవర్తిత్వం చేస్తుందనే వార్తను ప్రచురించిన వారు పాక్ కు చెందిన వారై ఉంటారు. ఇది నమ్మశక్యం కాని విషయం" అని పూనావాలా ఘాటుగా వ్యాఖ్యానించారు. ఓవైపు అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) నుంచి ఆర్థిక సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్న పాకిస్థాన్, ఇంతటి పెద్ద వివాదంలో మధ్యవర్తిగా ఎలా వ్యవహరిస్తుందని ఆయన ప్రశ్నించారు. అమెరికా, చైనా, సౌదీ అరేబియా వంటి దేశాలపై పాక్ ఆధారపడి ఉందని, అలాంటిది ఈ దేశాల మధ్య ఉన్న విభేదాల్లో తలదూర్చే స్థాయి పాకిస్థాన్ కు ఉందా?" అని సందేహం వ్యక్తం చేశారు. "కొన్నేళ్ల క్రితం ఇరాన్, పాకిస్థాన్‌లు ఒకరిపై ఒకరు క్షిపణులు ప్రయోగించుకున్నాయి. ఇటీవలే రంజాన్ మాసంలో ఆఫ్ఘనిస్థాన్‌పై పాక్ బాంబుల వర్షం కురిపించింది. ఇలాంటి చరిత్ర ఉన్న దేశం శాంతి కోసం మధ్యవర్తిత్వం ఎలా చేస్తుంది?" అని పూనావాలా విమర్శించారు. ఒకవేళ నిజంగా మధ్యవర్తిత్వం చేస్తుంటే, దాన్ని బహిరంగంగా ఎందుకు ప్రచారం చేసుకుంటారని ఆయన నిలదీశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో మధ్యవర్తిత్వం వహించే సత్తా కేవలం ఖతార్, ఒమన్, భారత్‌లకు మాత్రమే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని ప్రపంచం కోరుకోవడం లేదని, చమురు సంక్షోభానికి ముగింపు పలికేందుకు భారత్ సహా అన్ని దేశాలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## అసెంబ్లీ ఎన్నికల పోరు

### బెంగాల్‌లో దీదీ హ్యాట్రిక్.. తమిళనాట స్టాలిన్ జోరు!

ఢిల్లీ: దేశంలోని నాలుగు కీలక రాష్ట్రాలు, యూటీ అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ, పలు సంస్థలు నిర్వహించిన ఒపీనియన్ పోల్స్ ఆసక్తికర ఫలితాలను వెల్లడించాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అధికార పార్టీలే తిరిగి పీఠమెక్కనుండగా, అస్సాంలో బీజేపీ కూటమి అధికారాన్ని నిలబెట్టుకోనుంది. అయితే, కేరళలో మాత్రం హోరాహోరీ పోరు తప్పదని ఈ సర్వేలు స్పష్టం చేస్తున్నాయి.

బెంగాల్‌లో మమత హ్యాట్రిక్..

'వోట్ వైబ్' సంస్థ సర్వే ప్రకారం, పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తోంది. మొత్తం 294 స్థానాలున్న రాష్ట్రంలో టీఎంసీ 184 నుంచి 194 సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేసింది. గట్టి పోటీ ఇస్తుందనుకున్న బీజేపీ 98 నుంచి 108 స్థానాలతో సరిపెట్టుకోవచ్చని, లెఫ్ట్ పార్టీలు 1 నుంచి 3 సీట్లకే పరిమితమవుతాయని పేర్కొంది.

తమిళనాట డీఎంకే క్లీన్ స్వీప్..

'అగ్ని న్యూస్ సర్వీస్ (ఏఎస్ఎస్)' సర్వే ప్రకారం, తమిళనాడులో ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే కూటమి క్లీన్ స్వీప్ చేయనుంది. మొత్తం 234 స్థానాలకు గానూ డీఎంకే కూటమి ఏకంగా 180 సీట్లు కైవసం చేసుకుంటుందని తెలిపింది. ప్రతిపక్ష అన్నాడీఎంకే-బీజేపీ కూటమి 50 నుంచి 60 స్థానాలకే పరిమితం కానుంది. ఇదే సమయంలో, రాజకీయ రంగ ప్రవేశం చేసిన నటుడు విజయ్ 'టీవీకే' పార్టీ సుమారు 10 శాతం ఓట్లను చీల్చనుండటం గమనార్హం.

అస్సాం, కేరళలో ఇలా..

ఈశాన్య రాష్ట్రమైన అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి తన అధికారాన్ని నిలబెట్టుకోనుంది. 'వోట్ వైబ్' సర్వే ప్రకారం.. 126 సీట్లలో ఎన్డీయే 80 నుంచి 90 స్థానాల్లో గెలుపొందనుంది. విపక్ష ఇండియా కూటమికి 29 నుంచి 39 సీట్లు దక్కవచ్చని అంచనా. మరోవైపు, కేరళలో మాత్రం అధికార, విపక్ష కూటముల మధ్య నువ్వా? నేనా? అన్నట్లుగా పోరు సాగనుంది. 'మ్యాట్రిజ్-ఐఏఎన్ఎస్' సర్వే ప్రకారం, 140 స్థానాలున్న కేరళలో అధికార ఎల్డీఎఫ్ కూటమికి 61-71 సీట్లు, యూడీఎఫ్‌కు 58-69 సీట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపింది.


## ఆర్డీటీ సేవలపై మంత్రి లోకేశ్ కీలక ప్రకటన

అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో దశాబ్దాలుగా సేవలందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సేవలు ఇకపై నిరంతరాయంగా కొనసాగనున్నాయి. ఈ సంస్థకు ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఆర్ఏ) కింద లైసెన్స్ రెన్యువల్ పూర్తయినట్లు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. దీంతో ఆర్డీటీకి విదేశీ విరాళాల స్వీకరణకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు లోకేశ్ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఆర్డీటీ సేవలు నిలిచిపోవని గతంలోనే మాట ఇచ్చానని, ఆ మేరకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపినట్లు వివరించారు. పేదల ఇళ్ల నిర్మాణం, నిరుపేద పిల్లల చదువు, ఉపాధి, వైద్యం వంటి రంగాల్లో ఆర్డీటీ చేస్తున్న కృషిని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలకు వివరించినట్లు తెలిపారు. తమ విజ్ఞప్తి మేరకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని, దీంతో ఆర్డీటీ రెన్యువల్ ప్రక్రియ పూర్తయిందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షను నెరవేర్చినందుకు ప్రధాని మోదీకి, హోంమంత్రి అమిత్ షాతో పాటు కేంద్ర ప్రభుత్వ అధికారులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే దశాబ్దాలుగా సేవా స్ఫూర్తితో పనిచేస్తున్న ఆర్డీటీ నిర్వాహకులు మాంచో ఫెర్రర్‌కు అభినందనలు తెలిపారు. ఈ నిర్ణయంతో లక్షలాది మంది ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## ఎల్బీనగర్-హయత్‌నగర్ ఎలివేటెడ్ కారిడార్..

హైదరాబాద్: ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తర్వాత డీపీఆర్ తయారు చేస్తారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉందని, రామోజీ ఫిల్మ్ సిటీ దాటిన తర్వాత ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో.. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై నారాయణరెడ్డి ప్రశ్నించారు. తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ దాటిన తర్వాత పనామా వద్ద ఫ్లైఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. విజయవాడకు రెండు, మూడు గంటల్లో చేరే విధంగా.. డబుల్‌డెక్కర్ రోడ్డును మంజూరు చేయించుకున్నామన్నారు.

## పశ్చిమాసియా పరిస్థితులు...
## రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రకటన



ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆయా దేశాల్లో చిక్కుకున్న మనవారిని సురక్షితంగా తీసుకువచ్చామని తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై ఆయన రాజ్యసభలో మాట్లాడుతూ, పశ్చిమాసియా పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని అన్నారు. అక్కడ యుద్ధం జరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక సమస్యలు వస్తున్నాయని, ఇంధన సంక్షోభానికి దారితీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. మన దేశంలో ముడి చమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఎలాంటి ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం మనకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపారు. మరోవైపు, హార్మూజ్ జలసంధి మీదుగా భారత చమురు నౌకలు వస్తున్నాయని వెల్లడించారు. ఆ నౌకలు సురక్షితంగా మన పోర్టులకు చేరేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా అక్కడి నుంచి 3.54 లక్షల మంది భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చామని అన్నారు. ఈ దాడుల్లో కొంతమంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారని సభకు తెలిపారు. గల్ఫ్ దేశాలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. సమస్యలకు చర్చలు, సంప్రదింపులే ఏకైక పరిష్కారమని ప్రధాని మోదీ అన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్

మొదటి పేజి తరువాయి

రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అని మూడు జోన్లుగా విభజించాం. క్యూర్ పరిధిని సేవా రంగంగా, ప్యూర్‌ను తయారీ కేంద్రంగా, రేర్‌ను వ్యవసాయ ప్రాధాన్యతగా అభివృద్ధి చేయబోతున్నాం. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతం (క్యూర్)లోని కాలుష్య కారక పరిశ్రమలను బయటకు తరలిస్తే నగరం నివాస యోగ్యంగా మారుతుంది. అందుకే హిల్ట్ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్‌ను ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేసే క్రమంలో ఒకే విధమైన పరిపాలన విధానం కోసం మూడు మున్సిపల్ కార్పొరేషన్లు, నాలుగు పోలీసు కమిషనరేట్లు ఏర్పాటు చేశాం. భవిష్యత్ అభివృద్ధి కోసం ఒక రోడ్‌మ్యాప్‌ను తయారు చేశాం..'అని సీఎం తెలిపారు. నల్లగొండ జిల్లా ప్రజల కష్టాలను చూస్తే మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును ఎవరూ అడ్డుకోరు. రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ నగరంలో కాలుష్యం, జంతువుల కళేబరాలు, మనుషుల శవాలతో ఆ నీళ్లు వారికి ప్రాణాంతకంగా మారాయి. ఆ ప్రాంతంలో పండిన పంటలు, బోర్లలో నీళ్లు కూడా పిల్లలపైన విపరీతమైన ప్రభావం చూపిస్తున్నాయి. ఆ సమస్యల నుంచి స్థానికులకు విముక్తి కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాం.

మూసీలో శుభ్రమైన నీరు ప్రవహించేలా గోదావరి జలాలు తెస్తున్నాం..'అని ముఖ్యమంత్రి చెప్పారు. 'మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలెవ్వరికీ నష్టం చేయం. నిరాశ్రయులను చేయం. పునరావాసం కల్పిస్తాం. మెరుగైన వసతులు ఏర్పాటు చేసి తరలిస్తాం. ప్రాజెక్టును నిర్మిస్తూనే అక్కడ నష్టపోయే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం. విద్య, వైద్యం వంటి సదుపాయాలు కల్పిస్తాం. బఫర్ జోన్‌లో ఉండే వారికి ఏ రకంగా సహాయం అందించాలో అందిస్తాం. రాజకీయ ప్రయోజనాల కోసం మిమ్మల్ని ఉసిగొల్పే వాళ్ల ఉచ్చులో పడొద్దు. రాజకీయ పార్టీలు కూడా ప్రజల్లో అపోహలు సృష్టించకూడదు. అందరం కలిసి హైదరాబాద్ నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసుకుందాం..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీలు మహేశ్‌కుమార్‌గౌడ్, అద్దంకి దయాకర్ సోమవారం శాసనమండలిలో అడిగిన ప్రశ్నకు సీఎం సుదీర్ఘంగా సమాధానమిచ్చారు.

'మూసీ ప్రాజెక్టును ఆపాలన్న ఆలోచన నుంచి బయటకు రండి. ముందుకు తీసుకెళ్లడానికి సలహాలు ఇవ్వండి. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రారంభించింది తామే అని సిరిసిల్ల ఎమ్మెల్యే చెప్పారు. మూసీ నది వెంట 50 మీటర్ల బఫర్ జోన్ కూడా మీరు నిర్ణయించిందే. మీరు ప్రారంభించి అర్ధాంతరంగా వదిలేసిన పనినే మేం ముందుకు తీసుకెళుతున్నాం. ఈ విషయంలో మీరు ఏ సూచన చేసినా పరిగణనలోకి తీసుకుంటాం.

ప్రజలకు ఉపయోగపడేవి అయితే 100% అమలు చేస్తాం. నాకు సూచనలు ఇవ్వడానికి ఏదైనా ఇబ్బంది ఉంటే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లతో కేబినెట్ సబ్ కమిటీ వేస్తాం. ఆ కమిటీకి మీ సూచనలు చెప్పొచ్చు. 'గాంధీసరోవర్ నిర్మించేందుకు 98 ఎకరాల రక్షణ శాఖ భూమిని కేంద్రం ఇస్తుంది. టూరిజం శాఖ దగ్గర ఇంకో 100 ఎకరాలు ఉన్నాయి. ఆ అపార్ట్‌మెంట్‌ల (మధుపార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్‌ల అంశాన్ని ఉద్దేశించి) భూమి తీసుకోకపోయినా పరవాలేదు. కానీ ఆ అపార్ట్‌మెంట్‌లలో ఉండే మిత్రులు 200506లో 9 మీటర్ల బఫర్ జోన్ చూపించి అనుమతులు తీసుకున్నారు. అయితే 2016లో మూసీ బఫర్ జోన్ 50 మీటర్లు అయ్యింది. ఆ ప్రకారం మార్క్ చేస్తే సగం అపార్ట్‌మెంట్‌లు బఫర్ జోన్‌లో ఉంటాయి. భవిష్యత్తులో వాటిని అమ్ముకోవడానికి వీలుకాదు. అందువల్ల నష్టం జరుగుతుందని మాత్రమే చెబుతున్నాం. మీకు ఇష్టమైతే, ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం ఆ భూమిని ఇప్పుడు ఇస్తే నష్టపరిహారం ఇస్తాం. ప్రత్యామ్నాయం చూపడానికి కూడా అభ్యంతరం లేదు. 'ప్రజల సౌకర్యం కోసం ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి జైపాల్‌రెడ్డి ఉన్న సమయంలోనే హైదరాబాద్ నగరానికి మెట్రో రైలు సదుపాయం వచ్చింది. ఆనాడు దేశంలో రెండో స్థానంలో ఉన్న మన మెట్రో గత పదేళ్లలో నిర్లక్ష్యంతో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రో విస్తరణకు ఎల్అండ్‌టీ అనుకూలంగా లేకపోవడంతో మెట్రోను రూ.15 వేల కోట్లు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం స్వాదీనం చేసుకుంటోంది.

ఏప్రిల్ వరకు ఈ ప్రక్రియ ముగుస్తుంది. ఆ తర్వాత లాస్ట్‌మైల్ కనెక్టివిటీ వచ్చేలా మెట్రో రైలును నాగోల్ నుంచి ఎయిర్‌పోర్టుకు, గౌలిగూడ నుంచి చాంద్రాయణగుట్ట, రాయిదుర్గం నుంచి నియోపోలీస్ వరకు మొత్తం 76 కిలోమీటర్లు మార్గాన్ని రూ.24 వేల కోట్లతో నిర్మించేందుకు అన్ని ప్రణాళికలు పూర్తయ్యాయి. మెట్రో విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా ఉంది. 'హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు..

రోడ్లను అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్ అని మూడు రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం. బేగంపేట్ ఎయిర్‌పోర్టు మధ్యలో రన్‌వే కింది నుంచి అండర్‌పాస్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతి తెచ్చాం. పనులు జరుగుతున్నాయి. దేశంలో ఇలాంటి రోడ్డు ఎక్కడా లేదు. నల్లగొండ, విజయవాడ రోడ్డులో ఎలివేటెడ్ కారిడార్లను జూలై వరకు పూర్తిచేస్తాం. ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించి ప్రజల ప్రాణాలు కాపాడాలనుకుంటున్నాం. ఫుట్‌పాత్ వ్యాపారులకు ఎక్కడైనా స్థలాన్ని కేటాయించి ప్రోత్సహిస్తాం. మల్టీలెవల్ పార్కింగ్ విధానాన్ని అందుబాటులోకి తెస్తున్నాం..' అని సీఎం తెలిపారు.

### 'జల్ జీవన్ మిషన్ 2.0పై కేంద్రంతో
## ఏపీ ప్రభుత్వం ఎంఓయూ...

### ఎన్నికల హామీల్లో ఇది కూడా ఒకటన్న చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించే బృహత్తర లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'జల్ జీవన్ మిషన్ (జేజేఎం) 2.0' అమలు కోసం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. 2028 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 'హర్ ఘర్ జల్' (ప్రతి ఇంటికి కుళాయి నీరు) లక్ష్యాన్ని సాకారం చేసేలా కేంద్రం, ఏపీ మధ్య ఈ ఒప్పందం జరిగింది. ఢిల్లీలోని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ హాజరుకాగా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ ద్వారా, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్‌గా పాల్గొన్నారు. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి అశోక్ కుమార్ మీనా, ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. జల్ జీవన్ మిషన్‌ను 2028 వరకు పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రతి ఇంటికి సురక్షితమైన, స్థిరమైన తాగునీటిని అందించాలనేది మా ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటి. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు" అని అన్నారు. ఇదే సమయంలో, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ వర్చువల్‌గా మాట్లాడుతూ, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు జేజేఎం 2.0కు అనుమతి ఇచ్చామని తెలిపారు. "ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంపై ప్రధాని మోదీతో సంప్రదించారు. ఈ మిషన్ పొడిగింపు కోసం ఆయన చేసిన ప్రతిపాదనకు ధన్యవాదాలు. మొదటి దశలో 16 కోట్ల గృహాలకు కుళాయి కనెక్షన్లు ఇచ్చాం. మిగిలిన 3 కోట్ల ఇళ్లకు సురక్షిత నీటిని అందించాల్సి ఉంది" అని ఆయన వివరించారు. ఏపీలో నీటి నాణ్యతను పరీక్షించేందుకు డ్వాక్రా మహిళల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ తాజా ఎంఓయూతో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో కుళాయిల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయనున్నారు. గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థల ఆపరేషన్, మెయింటెనెన్స్‌కు ఏపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగానే నిర్వహణ బాధ్యతలను పంచాయతీలకు అప్పగించనుంది. త్వరలోనే ఏపీలోని జిల్లా కలెక్టర్లతో వర్చువల్ సమావేశం ఏర్పాటు చేసి, ప్రాజెక్టు లక్ష్యాలను నిర్దేశించుకుందామని కేంద్ర మంత్రి పాటిల్ తెలిపారు. జల్ జీవన్ మిషన్ విజయవంతానికి కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని, దీనిని ఏపీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 2047 నాటి 'వికసిత భారత్' లక్ష్యం నెరవేరాలంటే ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు చేరడం అత్యంత కీలకమని ఆయన నొక్కిచెప్పారు.

## అగ్నిప్రమాదాల వెనుక కుట్ర?

మొదటి పేజి తరువాయి

ఇది కేవలం ప్రమాదమా లేక ఎవరైనా కావాలని చేస్తున్న కుట్రనా అనే కోణంలో సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు.

సీఎం చంద్రబాబు వ్యక్తం చేసిన ప్రధాన సందేహాలు

రాజధాని ప్రాంతంలో గత కొద్ది రోజులుగా మూడు సార్లు ఇలాంటి ప్రమాదాలు జరగడం యాదృచ్ఛికం కాదని సీఎం అభిప్రాయపడ్డారు. వివిధ కాంట్రాక్టు సంస్థలకు చెందిన కోట్లాది రూపాయల విలువైన నిర్మాణ సామగ్రి కాలిపోవడం వెనుక ఏదైనా లోతైన కుట్ర ఉందేమో తేల్చాలని చెప్పారు. వెలగపూడి సీడ్ యాక్సిస్ రోడ్ వద్ద కూడా గతంలో ఇలాగే పైపులు అగ్నికి ఆహుతయ్యాయని, ఇప్పటి వరకు ఇలాంటి ఘటనలు మూడు జరిగాయని, ఇది ఉద్దేశపూర్వక చర్యగా కనిపిస్తోందని అధికారులు ప్రాథమిక సమాచారం అందించారు. సీఆర్డీఏ అధికారులు, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాజధాని ప్రాంతంలో సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేసేలా ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

రాయపూడిలో అసలేం జరిగింది?

అఖిల భారత సర్వీస్ అధికారుల కోసం నిర్మిస్తున్న నివాస సముదాయాల సమీపంలో నిల్వ ఉంచిన భారీ పైపులు ఒక్కసారిగా తగులబడ్డాయి. ఆకాశాన్ని అంటేలా ఎగిసిపడిన మంటలను చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఫైర్ ఇంజన్లు రంగంలోకి దిగి మంటలను అదుపు చేసినప్పటికీ, అప్పటికే భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.

## మాట ఇచ్చాం... మార్పు తెచ్చాం



అమరావతి: ఏపీలో ప్రతిష్ఠాత్మకమైన ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద శంకస్థాపన జరగడం తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు నేడు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఉత్తరాంధ్ర భవిష్యత్‌కు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఓ దిక్సూచి అని అభివర్ణించారు. డబుల్ ఇంజన్ సర్కారుతోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ సాధ్యమైందంటూ ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. "మాట ఇచ్చాం... మార్పు తెచ్చాం. ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రతీ రంగంలో, ప్రతీ ప్రాంతంలో మార్పు తెచ్చి చూపిస్తున్నాం. ఉత్తరాంధ్రలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ రాకతో గొప్ప ముందడుగు వేశాం. 21 నెలల క్రితం కబ్జాలు, కూల్చివేతలు, కేసులతో అభద్రత, భయం, మానసిక క్షోభతో అల్లాడిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో... నేడు అభివృద్ధి, అవకాశాలు, ఆకాంక్షలతో అన్ని చోట్లా ఆనందాన్ని, భవిష్యత్ పై భరోసాను తీసుకువచ్చాం. ఆంధ్రుల హక్కు అని పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ మన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిస్తే... ఇప్పుడు అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు అవుతున్న ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా పరిశ్రమ ఉత్తరాంధ్ర భవిష్యత్‌కు నూతన దిక్సూచి అవుతుంది. రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏర్పాటు అవుతున్న ఉక్కు కర్మాగారం ఉత్తరాంధ్రను ఉక్కు ఆంధ్రాగా మారుస్తుంది. ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో ఉక్కు రంగంలో ఏపీ దేశంలో అత్యున్నత స్థానానికి చేరుకుంటుంది. గౌరవ ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లనే 21 నెలల్లో ఇంత పెద్ద ప్లాంట్‌ను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. ప్లాంట్‌కు అవసరమైన ముడి ఖనిజం సరఫరా నుంచి అనుమతుల వరకు కేంద్రం వేగవంతమైన, సానుకూల నిర్ణయాలతో ప్రతి దశలోనూ ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చింది. డబుల్ ఇంజన్ సర్కారు ప్రగతిశీల నిర్ణయాల వల్లనే ఈ ప్రాంతంలో ఒక స్టీల్ సిటీ నిర్మితమవుతోంది. యువతకు లక్షల సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయి. వచ్చే మూడేళ్లలోనే ఈ ప్రాంతంలో అన్ని రంగాల్లో, అన్ని విధాలా అభివృద్ధి ఫలాలు అందుతాయి. భారతదేశంలోనే అతి పెద్ద స్టీల్ ప్లాంట్‌కు అడుగులు పడిన సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు శుభాకాంక్షలు" అంటూ సీఎం చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.

### మోదీ నిర్ణయాధికారంపై ట్రంప్ కు
### కూడా అవగాహన ఉంది: రాహుల్ గాంధీ వ్యంగ్యం

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భారతదేశ విదేశాంగ విధానం పూర్తిగా బలహీనపడిందని, జాతీయ ప్రయోజనాలకు బదులుగా అది ప్రధాని "వ్యక్తిగత విదేశాంగ విధానం"గా మారిపోయిందని ఆయన ఆరోపించారు. మంగళవారం నాడు పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రధాని రాజీపడితే, మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్లే. ఈ విషయం అందరికీ స్పష్టంగా కనిపిస్తోంది" అని రాహుల్ అన్నారు. ప్రధాని మోదీ నిర్ణయాధికారంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వంటి ప్రపంచ నాయకులకు కూడా అవగాహన ఉందని ఆయన ఎద్దేవా చేశారు. పార్లమెంటులో ప్రధాని చేసిన ప్రసంగం అసంబద్ధంగా ఉందని, దేశ ప్రధాని హోదాకు తగ్గట్లుగా అది లేదని విమర్శించారు. ప్రభుత్వ విధానాల వల్ల రాబోయే రోజుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోనున్నారని రాహుల్ హెచ్చరించారు. "ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఎల్పీజీ, పెట్రోల్, ఎరువులు.. ఇలా అన్నింటి ధరలు పెరిగి ప్రజలు నష్టపోతారు" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో ప్రభుత్వ వైఫల్యాలను గుర్తుచేస్తూ, ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొన్నారో వారు మర్చిపోయారని విమర్శించారు. బుధవారం జరగనున్న అఖిలపక్ష సమావేశాన్ని స్వాగతించినప్పటికీ, కేరళలో ముందే ఖరారైన కార్యక్రమం ఉన్నందున తాను హాజరు కాలేనని రాహుల్ స్పష్టం చేశారు. "అమెరికా, ఇజ్రాయెల్ ఏం చెబితే ప్రధాని మోదీ అదే చేస్తారని నేను రాసివ్వగలను. ఆయన ఎప్పటికీ భారత ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకోలేరు" అని రాహుల్ గాంధీ తీవ్రంగా ఆరోపించారు. ఇదే విషయాన్ని ఆయన తన 'ఎక్స్' ఖాతాలో కూడా పోస్ట్ చేశారు.

## మతం మారితే ఎస్సీ, ఎస్టీ హోదా రద్దు..

మొదటి పేజి తరువాయి

సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మత మార్పిడి తర్వాత కూడా పాత కుల హోదాను కొనసాగించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎస్సీ హోదా అనేది కేవలం హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతాలకు చెందిన వారికే వర్తిస్తుందని ధర్మాసనం గుర్తు చేసింది. చారిత్రకంగా ఎదుర్కొన్న సామాజిక వెనుకబాటుతనం, అంటరానితనం వంటి తీవ్రమైన వివక్ష ఆధారంగానే రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. ఒక వ్యక్తి వేరే మతంలోకి మారినప్పుడు, అతను ఆ మతంలోని సామాజిక నిర్మాణంలోకి వెళతాడని, పాత కులంతో ముడిపడిన వివక్షకు గురయ్యే అవకాశం ఉండదని కోర్టు అభిప్రాయపడింది. ఈ తీర్పు నేపథ్యంలో, ఇకపై మత మార్పిడి చేసుకున్న ఎస్సీ, ఎస్టీలు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో జనరల్ కేటగిరీ కిందనే పరిగణించబడతారు. వారికి ప్రత్యేక రిజర్వేషన్ ప్రయోజనాలు లభించవు. చట్ట ప్రకారం మతం మారడం అంటే, ఆ వ్యక్తి తన పూర్వపు కుల మూలాలను వదులుకున్నట్లేనని కోర్టు తేల్చి చెప్పింది. ఈ తీర్పు రిజర్వేషన్ల అమలుపై భవిష్యత్తులో గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. దీనివల్ల రిజర్వేషన్ల దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని కొందరు భావిస్తుండగా, మతం మారినంత మాత్రాన వ్యక్తుల ఆర్థిక, సామాజిక స్థితిగతుల్లో మార్పు రాదని, వారికి రిజర్వేషన్లు కొనసాగించాలనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

### అమెరికా మా షరతులకు అంగీకరిస్తేనే యుద్ధం ఆగుతుంది

ఢిల్లీ: అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌లోని ఇంధన మౌలిక సదుపాయాలపై పక్కా ప్రణాళికతో చేయాలనుకున్న సైనిక దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే, అమెరికా మెత్తబడినప్పటికీ ఇరాన్ మాత్రం తన వైఖరిని స్పష్టం చేసింది. తమపై విధించిన అన్ని ఆంక్షలను ఎత్తివేసి, జరిగిన నష్టానికి పరిహారం చెల్లించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేసింది. ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "గత రెండు రోజులుగా ఇరాన్‌తో జరిపిన చర్చలు ఫలవంతంగా సాగుతున్నాయి. ఈ చర్చల స్ఫూర్తితో ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలపై చేపట్టాల్సిన సైనిక దాడులను 5 రోజుల పాటు వాయిదా వేయాలని ఆదేశించాను" అని ట్రంప్ పేర్కొన్నారు. చర్చల పురోగతిని బట్టి తదుపరి నిర్ణయం ఉంటుందని ఆయన సంకేతాలిచ్చారు. ట్రంప్ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే ఇరాన్ సుప్రీం లీడర్ సైనిక సలహాదారు మొహ్సెన్ రెజాయీ స్పందించారు. 'న్యూస్18' కథనం ప్రకారం... "మాపై విధించిన ఆంక్షలు పూర్తిగా ఎత్తివేసి, మాకు జరిగిన నష్టాన్ని పరిహారంగా చెల్లించే వరకు యుద్ధం కొనసాగుతుంది" అని ఆయన అన్నారు. అంతేగాక ఇరాన్ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకోదని అంతర్జాతీయ హామీ కూడా కావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య శాంతి స్థాపన ప్రక్రియ సంక్లిష్టంగానే ఉందని స్పష్టమవుతోంది.

## ఆంబోతుల కొట్లాటలో సామాన్యులే బలి: కేటీఆర్

హైదరాబాద్: రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ సిలిండర్ల కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ క్రమంలో గన్‌పార్కు వద్ద కేటీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో వినూత్నంగా నిరసన తెలిపారు. అంతర్జాతీయ పరిణామాల సాకుతో సామాన్యులకు సిలిండర్లు దొరకకుండా చేస్తున్నారని, గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి దాపురించిందని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని అబద్ధాలు చెబుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం పెట్రోలియం శాఖ తమ పరిధిలో లేదని తప్పించుకుంటోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. వీరిద్దరి వైఖరి "ఆంబోతుల కొట్లాటలో లేగదూడలు బలైనట్లు" సామాన్య ప్రజల పాలిట శాపంగా మారిందని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో గ్యాస్ సిలిండర్ బరువును 14 కిలోల నుంచి 10 కిలోలకు తగ్గించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, ఇది ప్రజల జేబులకు చిల్లు పెట్టడమేనని ఆయన ఆరోపించారు. గ్యాస్ సరఫరాపై నెలకొన్న అయోమయాన్ని తొలగించేలా ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, కేంద్రం వెంటనే జోక్యం చేసుకుని కొరత తీర్చాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను
## సిగ్గులేకుండా వారి ఖాతాలో వేసుకుంటున్నారు


కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందన్న డిమాండ్లతో అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీఆర్ఎస్ విద్యార్థి నేతలను అరెస్టు చేయడం దుర్మార్గమని కేటీఆర్ అన్నారు. బడ్జెట్ సమావేశాల సమయంలోనైనా నిధులు విడుదల చేయాల్సిందిపోయి, ప్రశ్నించిన గొంతుకలపై ఉక్కుపాదం మోపడం రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణాన్ని తలపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీల అమలు కోసం విద్యార్థులు అసెంబ్లీని ముట్టడించాల్సిన దుస్థితిని కల్పించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుపడాలని హితవు పలికారు. విద్యాశాఖ మంత్రిగా కూడా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యం వల్లే రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, పేద విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో 127 మంది విద్యార్థులు మరణించినా ముఖ్యమంత్రిలో కనీస చలనం లేదని, ఇప్పటివరకు దానిపై స్పందించకపోవడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి బకాయిపడ్డ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మాటను మూడేళ్లు కావస్తున్న నేపథ్యంలోనైనా నిలబెట్టుకోవాలని సూచించారు. అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్వి నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అసంపూర్తిగా మిగిలిపోయిన లింక్ రోడ్ల ను పూర్తి చేయాలని

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** అసెంబ్లీ లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హైటెక్ సిటీ గౌసియా కేఫ్ నుండి కొత్తగూడా హర్ష టాయోట వరకు 100 ఫీట్ల రోడ్డు, అపర్ణ హిల్ పార్క్ నుండి గంగారాం హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు, నల్లగండ్ల రత్నదీప్ సూపర్ మార్కెట్ నుండి శేరిలింగంపల్లి జోనల్ ఆఫీస్ వరకు కలిపే లింక్ రోడ్డు, ముంబాయి జాతీయ రహదారి చీఎ 65 పై హోమ్ జ్యువెల్ నుండి వయా రైల్వే ట్రాక్ మీదుగా జోనల్ కార్యాలయం కు కలిపే ఫ్లై ఓవర్ మరియు లింక్ లింక్ రోడ్డు పనులను ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అసెంబ్లీ వేదికగా మాట్లాడటం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్రం లోనే అత్యధిక ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతం మరియు అత్యధిక ట్రాఫిక్ ప్రాంతం అని గతంలో నాలుగు ఐదు లింక్ రోడ్లు మంజూరై సగం పనులు పూర్తి అయి ఉన్నవి అని

కొత్త లింక్ రోడ్ల ఆవశ్యకత

1. హైటెక్స్ గౌసియ కేఫ్ నుండి కొత్తగూడా హర్ష టాయోట



వరకు 100 ఫీట్ల రోడ్డు పనులు

2. అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు వద్ద హనుమాన్

దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు పనులు.

3. నల్లగండ్ల రత్న దీప్ సూపర్ మార్కెట్ నుండి శేరిలింగంపల్లి జోనల్ ఆఫీస్ వరకు కలిపే లింక్ రోడ్డు పనులు.

4. ముంబాయి జాతీయ రహదారి(చీఎ 65) పై హోమ్ జ్యూవెల్ నుండి వయా

రైల్వే ట్రాక్ మీదుగా జోనల్ కార్యాలయం కు కలిపే ఫ్లై ఓవర్ మరియు లింక్ రోడ్డు పనులు. మంజూరి అయి సగం పనులు పూర్తి అయినవి అని, వీటిని ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని,ప్రత్యేక శ్రద్ధ పెట్టి పూర్తి చేయాలని, అధికారుల కొరత, భూ సేకరణ అధికారుల కొరత వలన రోడ్లు సగం లో ఆగిపోయినవి అని, అధికారులను నియమించి, ప్రథమ ప్రాధాన్యత గా తీసుకోవాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన లింక్ రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేసి ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని, ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని ముఖ్యమంత్రి కి విన్నవించుకుంటున్నాను అని ఎమ్మెల్యే గాంధీ అసెంబ్లీ వేదికగా మాట్లాడటం జరిగినది. ఈ లింక్ రోడ్లు పూర్తి చేయడం వలన ప్రజలకు ట్రాఫిక్ తగ్గి ,సమయం , వాహనాల ఇంధనం తగ్గునని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

## అలంపూర్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

అలంపూర్ విద్యార్థుల డిమాండ్

గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** అలంపూర్ పట్టణం పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రజాప్రతినిధులకు,కులసంఘాల నాయకులకు,విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు,మేధావులకు ,విద్యాభిమానులకు అందరికీ నమస్కారములు.. స్వాతంత్రం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు కావస్తున్న నియోజకవర్గ కేంద్రమైన అలంపూర్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం కడు శోచనీయం. ప్రతి సంవత్సరం ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్నా విద్యార్థులు ఈసంవత్సరమైనా డిగ్రీ కళాశాల వస్తుందని దశాబ్దాలుగా ఎదురుచూస్తూనే ఉన్నారు.కానీ వారి ఆశలు అడియాశలే అవుతున్నాయి.ఎన్ని పోరాటాలు,ధర్నాలు చేసిన అలంపూర్ విద్యార్థుల కల కలగానే మిగులుతుంది. నాయకుల వాగ్దానాలు నెరవేరడం లేదు. ఇంటర్మీడియట్ పూర్తి అయ్యాక డిగ్రీ చదువుకోవడానికి దగ్గరలో కాలేజ్ లు లేక అమ్మాయిలను దూరప్రాంతాలకు లేదా ఇతర రాష్ట్రాలకు పంపలేక మధ్యలోనే చదువు మాన్పించి ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారు.మరొక ఘోరమైన విషయం ఏమిటంటే అలంపూర్ నియోజకవర్గంలో ఉర్దూ మీడియం 10వ తరగతి తర్వాత అఠ్వతీ చదవడానికి కూడా ఉర్దూ మీడియం లో కళాశాల అందుబాటులో లేదు.చిన్న చిన్న విషయాలకే పెద్ద పెద్ద పోరాటాలు చేస్తున్నట్లు రోజు ఒుఞ్ఞ్'ం ఖజూజా లలో పోస్టులు పెట్టే యువత మన అలంపూర్ విద్యార్థుల భవిష్యత్ కు ముఖ్యమైన డిగ్రీ కాలేజీ కొరకు పోరాటం చేయకపోవడం బాధకరం. ప్రజా ప్రతినిధులు,అన్ని పార్టీల నాయకులు,కులసంఘాల నాయకులు మా భవిష్యత్ గురించి ఆలోచించి ఆలంపూర్ లో చేసే పోరాటం అసెంబ్లీకి తాకే విధంగా చేసి వచ్చే విద్యా సంవత్సరమునకు అలంపూర్ పట్టణంకు +శీఙ్.డిగ్రీ కళాశాల రావడానికి ఐక్యమతంతో కృషి చేస్తారని ఆశిస్తున్నాముఅని అలంపూర్ విద్యార్థులు కోరుతున్నారు

## రాజోలిలో 27న ఉచిత కంటి వైద్యశిబిరం

గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలకేంద్రంలో కీర్తి శేషులు ఎం శ్రీరామ్ రెడ్డి జయంతి సందర్భంగా ఈ నెల 27న శుక్రవారం ఉదయం 10గంటలకు ఉచిత కంటి వైద్య శిబిరం ను నిర్వహించడం జరుగుతుందని రాజోలి గ్రామ ఉప సర్పంచ్ శ్రీమతి ఎం సంధ్య శ్రీరాం రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాజోలి మండల కేంద్రం లోని రైతు ఆగ్రో సేవా కేంద్రం దగ్గర ఈ ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుంది అని ఆమె తెలిపారు. ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసమైన వారికీ ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని ఆమె చెప్పారు. ఈ అవకాశం ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు

## దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలి

TMHD రాష్ట్ర కమిటీ డిమాండ్




గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఉండదని తాజాగా వెలువడిన సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడికొండ సామెల్ మాట్లాడారు. ఈ తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 మరియు ఆర్టికల్ 25లను ఈ తీర్పు ఉల్లంఘిస్తున్నదని పేర్కొన్నారు. ఆర్టికల్ 15 ప్రకారం మతం, కులం ఆధారంగా వివక్ష చూపరాదని, ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను హామీ ఇస్తుందని తెలిపారు. మత మార్పిడి చేసుకున్న కారణంగా వ్యక్తికి లభించే సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. మత స్వేచ్ఛ ఆధ్యాత్మిక అంశమైతే, కులం ఒక సామాజిక సమస్య అని, ఈ రెండింటిని అనుసంధానం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ తీర్పుపై పునర్విచారణ కోరుతూ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల హక్కులను కాపాడటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. క్రైస్తవం, ఇస్లాం లేదా బౌద్ధం మతాలకు మారినప్పటికీ, షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు ఎదుర్కొనే కుల వివక్ష పూర్తిగా తగ్గిపోలేదని ఆయన గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన కారంచేడు, చుండూరు ఘటనలను ఉదాహరణగా చూపుతూ, మత మార్పిడి జరిగినా కుల ఆధారిత హింస కొనసాగుతూనే ఉందన్నారు.ఈ తీర్పు వల్ల క్రైస్తవం లేదా ఇస్లాం మతాలను అనుసరించే లక్షలాది అణగారిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని చెప్పారు. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద లభించే రక్షణలు అందకపోవడం వల్ల వారి భద్రతపై ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు.

## భౌతికకాయానికి నివాళులర్పించిన బాసు హనుమంతు నాయుడు



గద్వాల( **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం తుర్కోనిపల్లి గ్రామంలో టీచర్ కాంతయ్య తల్లి పాల పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది..విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట,శేఖర్ నాయుడు, శ్రీరాములు, మోహన్,నరసింహులు, మధు వీరేష్ మరియు తదితరులు ఉన్నారు.

## ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం..

10 మంది సజీవదహనం



మార్కాపురం **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** రాయవరం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధం కాగా, 10 మంది సజీవదహనం అయ్యారు. మార్కాపురం జిల్లాలో రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి అమరావతి, మార్కాపురం జిల్లా, రాయవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్-ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సాయంపై ముఖ్యమంత్రి సమాచారం తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ నుంచి నెల్లూరుకు హరికృష్ణ ట్రావెల్స్ కు చెందిన ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన మరో 20 మందిని తక్షణమే వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని జిల్లా పోలీసు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మృతుల సంఖ్యపెరిగే అవకాశం ఉందన్న సమాచారంపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

## రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన సామాజిక కార్యకర్త మాన్ దొడ్డి హసన్.



గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రానికి సంబంధించిన నిరుపేద సెంట్రింగ్ కార్మికుడైన గూడుసావలి కూతురు వివాహానికి "తెలంగాణ హ్యూమన్ రైట్స్" ప్రెసిడెంట్ హసన్ గారు రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి తన గొప్ప మనసును చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి జోగులాంబ గద్వాల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ డి ఎండి తాహెర్ పాల్గొని వారి చేతుల మీదుగా రెండు లక్షల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాన్ దొడ్డి గ్రామ సర్పంచ్ బాబురావు గారు ,ఎక్స్ ఎం పి టి సి మన్సూర్ గారు,డాక్టర్ తిరుపతయ్య గారు ,నజీర్ గారు, మునాఫ్ గారు,కిరణ్ గారు,సయ్యద్ అజ్గర్ గారు మరియు నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ విడుదలకై మరియు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదలకై పోరు దీక్ష

నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలుకై "పోరు దీక్ష పోస్టర్" ను ఆవిష్కరించిన

ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్లి

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు

బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

పోరు దీక్షను విజయవంతం చేద్దాం



గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** ఈ నెల మార్చి 30న (సోమవారం) నాడు గద్వాల జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ వైయస్సార్ చౌక్ నందు దీ=ూఎ ఆధ్వర్యంలో జరిగేనిరుద్యోగుల,విద్యార్థుల పోరు దీక్ష జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం పాతబస్టాండ్ వైఎస్ఆర్ చౌక్ నందు నిర్వహించే కార్యక్రమంనకు సంబంధించి బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోరు దీక్ష పోస్టర్ ఆవిష్కరణను ఐజ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ గారి నివాసం నందు ఆవిష్కరించారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 10000 వేల కోట్లును విడుదల చేయకుండా మోసంసంవత్సరంలోపు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అని మోసం ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా మోసం. జాబ్ క్యాలెండర్ మోసం.విద్యా రంగానికి 15% బడ్జెట్ కేటాయిస్తాం అని మోసం. ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యాభరోసా కార్డు అమలు కాలేదు. గురుకులాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండగా, కలుషిత ఆహారం తినడం వలన రాష్ట్రంలో ఇప్పటికి 126 మంది విద్యార్థులు చనిపోవడం జరిగింది ఈ మరణాలకు బాధ్యత రేవంత్ రెడ్డి సర్కార్ దే.ఎస్సి, ఎస్టి విద్యార్థులు 10 వ తరగతి పాస్ అయితే 10000, ఇంటర్ పాస్ అయితే పదిహేను వేలు, డిగ్రీ పాసైతే 25000, పిజి పాస్ అయితే లక్ష, పిహెచ్డి పాస్ అయితే ఐదు లక్షలు ఇస్తా మోసం. 6 గ్యారంటీ లకు పంగనామాలు పె

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం.. ఆచూకీ కోసం పోలీసుల ఆరా..



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద గురువారం ఒక అజ్ఞాత వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మస్జీద్ రోడ్డు డివైడర్ సమీపంలో శవం పడి ఉందన్న సమాచారంతో బాలానగర్ సీఐ నర్సింహా రాజు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు, మృతుడి వయస్సు 45-50 ఏళ్ల మధ్య ఉంటుందని, అతను తెలుపు రంగు బనియన్ ధరించి ఉన్నాడని వెల్లడించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, మృతుడిని గుర్తించిన వారు వెంటనే 8712663209 లేదా 87126 63200 నెంబర్లను సంప్రదించాలని సీఐ నర్సింహా రాజు కోరారు.

## అలంపూరు పూరపాలక పట్టణ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్న ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** ప్రజా ప్రభుత్వంలో పరుగులు తీస్తున్న అభివృద్ధి పనులుఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సౌకర్యార్థం కాంగ్రెస్ ప్రభుత్వంలో నూతన సిసి రోడ్డు నిర్మాణం.హాస్పిటల్ రోడ్డు 44 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పనులకు ఈరోజు భూమి పూజ అలంపూరు పురపాలక పట్టణంలో ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే రహదారిలో ప్రజల సౌకర్యార్థం నూతన సిసి రోడ్డు నిర్మాణం పనులను 44 లక్షల రూపాయలతో ప్రారంభించారు.ఏఐసీసీ కార్యదర్శి, అలంపూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ గారి సహకారంతోబి తేదీ : 19/07/2025 జీవో ద్వారా నిధులు మంజూరు.అలంపూరు పురపాలక పట్టణంలో ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ గారి సహకారంతో పలు అభివృద్ధి పనులు జరగబోతున్నాయి.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి ఈరమ్మ మద్దిలేటి గారు ఐదవ వార్డ్ కౌన్సిలర్ మల్లెపోగ్ జమన్న గారు,కాంగ్రెస్ నాయకులు డి. సురేష్ గారు, యూ.సుందర్ రాజు గారు, డి.నరసింహ గారు, జాన్ గారు, ఎల్లన్న గారు, బుచ్చన్న గారు, మల్లెపోగు శేఖర్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక డంప్ లు సీజ్ చేసిన రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు



గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** గద్వాల జిల్లా గట్టు మండలం బల్గెర గ్రామ శివారులో అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంపులను గురువారం రెవెన్యూ అధికారులు గుర్తించారు. అధికారుల అనుమతులు లేకుండా గ్రామ శివారులో ఒకే చోట దాదాపు అయిదు టిప్పర్ల వరకు నిలువ చేసిన ఇసుకను పోలీసుల సహాయంతో విచారణ జరిపి సీజ్ చేసినట్లు తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుకను తవ్వినా, తరలించినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎస్ఐ, శేఖర్ గౌడ్, ఆర్ఐ, తదితరులు పాల్గొన్నారు.


## బాసు హనుమంతు నాయుడు గారిని శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు గారి స్వగృహం నందు ఈ నెల 27వ తేదీన అనగా రేపు 1వ వార్డు నదిఅగ్రహారంలోని శ్రీశ్రీశ్రీ ఆవదూత రామాలయ దేవస్థానం నందు జరిగే శ్రీశ్రీశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాల్సిందిగా బాసు హనుమంతు నాయుడు గారికి కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఆహ్వానం పత్రికను అందజేసి,ఆహ్వానించారు.

## పల్లె బస్తీ నిద్ర ను జయప్రదం చేయండి

స్వేరోస్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు బెండారి సునంద్




గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** భీమ్ దీక్షలో భాగంగా ఈనెల 29 తారీఖున ఆదివారం ధరూర్ మండలం మార్లబీడు గ్రామానికి పల్లెనిద్ర కార్యక్రమానికి స్వేరోస్ ఫౌండర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు వస్తున్నారు. ప్రతి ఒక్కరు వచ్చి పల్లెనిద్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుతున్నాం. జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్నటువంటి సీనియర్స్ స్వేరోస్ మరియు స్వేరోస్ కార్యకర్తలు అందరూ కూడా రావలసిందిగా విజ్ఞప్తి చేస్తూ కోరుతున్నాం

## రిజర్వేషన్లు నిజంగా రద్దు కావాలి అనే భావన చాలా మందిలో ఉంది. వేల సంవత్సరాలుగా పౌరోహిత్యం, వ్యాపారం, పాలన వంటి రంగాలు కొన్ని కులాలకే పరిమితమైపోయాయి



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** ఇప్పటికీ కుల ఆధారిత రిజర్వేషన్ల ప్రయోజనాలు కూడా అదే వర్గాలకు ఎక్కువగా చేరుతున్నాయనే అభిప్రాయం ఉంది. ఈ పరిస్థితి మారాల్సిన అవసరం ఉంది. ఒక రోజు పౌరోహిత్యం చేసే వారు శానిటేషన్ పనులు చేయడానికి కూడా సిద్ధంగా ఉండాలి. అలాగే శానిటేషన్ పనులు చేసే వారికి పౌరోహిత్యం చేసే అవకాశాలు ఇవ్వాలి. అప్పుడే మీఘ్ఫ్ఘ్ఘ్ఖ +ఖఅన్ఫ్రఋ ఊహించిన స్వరాజ్యం నిజంగా సాకారం అవుతుంది. అప్పుడు మాత్రమే ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కలిగి, నిజమైన సమానత్వ సమాజం నిర్మించబడుతుంది. అవును, కుల ఆధారిత రిజర్వేషన్లు ముగియాలి అనే అభిప్రాయం ఒకవైపు ఉంది. అదే సమయంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలి. వృత్తులు---ధోబీ, నాయి, కుంభకారుడు, కమ్మరి, మాదిగ, గౌడ వంటి సంప్రదాయ వృత్తులు---కేవలం కొన్ని కులాలకే పరిమితం కాకూడదు. ఈ వృత్తులను కులాల ఆధారంగా పరిమితం చేసే హక్కు ఎవరికీ లేదు. అన్ని కులాల వారికీ అన్ని వృత్తుల్లో సమాన అవకాశాలు ఉండాలి. సమానత్వం, న్యాయం ఉన్న సమాజం ఏర్పడాలి. అదే సమయంలో హిందూ ధర్మం యొక్క సారాన్ని కూడా కాపాడుకోవాలి.

## కేపీహెచ్బీ పోలీసులు డీకాయ్ ఆపరేషన్ నిర్వహించి, జె ఎన్ టి యు, బస్టాప్ వద్ద ఇద్దరు అంతర్రాష్ట్ర మొబైల్ ఫోన్ దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగింది.




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** ఆరోపితులు రద్దీగా ఉన్న బస్టాప్‌లను లక్ష్యంగా చేసుకొని, తొందరపాటుగా బస్సుల్లో ఎక్కే, దిగే ప్రయాణికులను గుర్తించి, వారి అజాగ్రత్తను ఆసరాగా తీసుకొని విలువైన మొబైల్ ఫోన్లు దొంగిలించేవారు. ఈ ఆపరేషన్‌లో పోలీసులు వారి వద్ద నుండి నాలుగు విలువైన మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు,వాటి విలువ దాదాపు ఒక లక్ష యాభై వేలు .

**ఆరోపితుల వివరాలు:**

1: అవుల నరేంద్ర, తండ్రి: వెంకటేశ్, వయస్సు: 24 సంవత్సరాలు, వృత్తి: నిరుద్యోగి, నివాసం: డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్స్, నందన్ వనము, భూపేష్ గుప్తా నగర్, మీర్‌పేట్, ఆర్.ఆర్. జిల్లా, (స్థిర నివాసం: విజయనగరం, ఆంధ్రప్రదేశ్)

2: చింత ప్రభు ఏ మేఖల రాజు, తండ్రి: చింత శ్రీను, వయస్సు: 26 సంవత్సరాలు, కులం: తెలగపాముల, వృత్తి: పెయింటర్, నివాసం: గంగమ్మ దేవాలయం వీధి, ఆకువీడు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

ఈ కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతోంది.

# అరైవ్ అలైవ్'రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన సిఐ మాదాసు శంకర్ గౌడ్.



రాజాపేట, **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం 'అరైవ్ అలైవ్' ( అరైవ్, లైవ్ )లో భాగంగా గురువారం రాజపేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో ప్రత్యేక అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి యాదగిరిగుట్ట సీఐ మాదాసు శంకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రతపై విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ శంకర్ మాట్లాడుతూ,విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. రోడ్డు భద్రత కేవలం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత కూడా అని ఆయన పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి,అలాగే కార్లలో ప్రయాణించే వారు సీటుబెల్ట్ వినియోగించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం వంటి ప్రమాదకర అలవాట్లు ప్రాణాపాయానికి దారితీస్తాయని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల కూడా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఇతరులకు తెలియజేయకూడదని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు.ముఖ్యంగా 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత రోడ్డు ప్రమాదాలకు ఎక్కువగా గురవుతున్నారని, అందువల్ల విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ఈ అంశాలపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజపేట ఎస్ఐ లింగారెడ్డి , ఏఎస్ఐ ప్రకాష్, పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ పోతంశెట్టి సుధాకర్ పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులుపాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో విద్యార్థులందరూ రోడ్డు నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమ నినాదం సేఫ్ రోడ్స్ రెస్పాన్సిబిల్ డ్రైవింగ్ సేవ్డ్ లైవ్స్ ను ప్రతిధ్వనింపజేశారు.

# పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి




మంచిర్యాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** బెస్ట్ అవైలబుల్ స్కూల్ పెండింగ్ బకాయిలు 218 కోట్లు తక్షణమే విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 10వేల కోట్ల స్కాలర్ షిప్పులు,ఫీజు రియంబర్స్ మెంటు నిధులను వెంటనే విడుదల చేయకపోతే ముఖ్యమంత్రిని రోడ్లపై తిరగనివ్వమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీకాంత్ అన్నారు.విద్యార్థులకు రావాల్సిన ఉపకార వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యూ. తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని డిగ్రీ,ఇంజినీరింగ్,పీజీ,ప్రొఫెషనల్ కాలేజీల బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ కళాశాలలో డిగ్రీ కళాశాల ముందు పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీకాంత్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 25 నెలలు గడిచిపోయిందని,అధికారంలోకి వస్తే విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని,పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేస్తామని,ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం రెగ్యులర్గా నిధులను విడుదల చేస్తామని నమ్మ బలికిందని అన్నారు.కానీ రేవంత్ రెడ్డి దగ్గర నుండి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయడానికి మనసు రావడం లేదని,దాదాపు 10వేల కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బాకీ పడిందన్నారు.ఈ నిధుల విడుదలకు విద్యార్థులు విద్యార్థి సంఘాలు విద్యాసంస్థల యాజమాన్యాలు దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తున్నారని,ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ కోసం పిడిఎస్ యు అనేక ఉద్యమాలు నిర్వహించిందని,జిల్లాల్లో కలెక్టరేట్లను,మంత్రుల ఇండ్లను,హైదరాబాదులో మినిస్టర్ క్వార్టర్ లను ముట్టడించిందని,పలు దపాలు ఛలో అసెంబ్లీ ముట్టడిలు ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడించి ఎన్ని పోరాటాలు చేసినా ప్రభుత్వానికి చలనం రావడం లేదన్నారు.ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తూ విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తే రేవంత్ రెడ్డి గారిని ఎక్కడికక్కడ రోడ్ల మీదకి రాకుండా అడ్డుకుంటామని పి.డి.ఎస్.యూ. సంఘం తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.కాబట్టి ప్రభుత్వం వెంటనే బడ్జెట్లో విద్యారంగానికి స్కాలర్షిప్లకు అధిక నిధులు కేటాయించాలని,బెస్ట్ అవైలబుల్ స్కూల్స్కు ఇవ్వాల్సిన 218 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు రెడ్డి చరణ్,జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్,కే.కార్తీక,కళాశాల యాజమాన్యాలు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల,**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** జాతీయ రహదారి 63 విస్తరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకొని,పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని మందమర్రి మండలం తిమ్మాపూర్ ప్రాంతంలో ఆర్మూర్ నుండి చంద్రాపూర్ జాతీయ రహదారి 63 పనులను మండల తహసిల్దార్ సతీష్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అభివృద్ధిలో భాగంగా చేపట్టిన జాతీయ రహదారి విస్తరణ పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం మందమర్రి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును మండల తహసిల్దార్ సతీష్,మున్సిపల్ కమిషనర్ రాజలింగులతో కలిసి పరిశీలించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,అంతర్గత రహదారులు,మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచి బ్లీచింగ్ చేయాలని తెలిపారు.ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి,పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలని,మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను నిబంధనలకు లోబడి చేపట్టేలా అవగాహన కల్పించాలని,నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను, ఇతర పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.నివాసాల నుండి సేకరించిన చెత్తలో ఉపయోగకరమైన వాటిని వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31, ఏప్రిల్ 01 తేదీల్లో తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి

మార్చి 31న ఉదయం 6 గంటల నుండి
ఏప్రిల్ 1న ఉదయం 10 గంటల వరకు
మాత్రమే భక్తులకు అనుమతి

తుంబురు తీర్థ ముక్కోటికి విచ్చేసే భక్తుల
సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు

తిరుమల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి మార్చి 31, ఏప్రిల్ 01 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో భక్తుల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో సోమవారం టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు:** తుంబురు తీర్థానికి మార్చి 31న ఉదయం 6 గంటల నుండి ఏప్రిల్ 1న ఉదయం 10 గంటల వరకు భక్తులను అనుమతిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, త్రాగునీటిని 100 మంది శ్రీవారి సేవకులు ద్వారా పంపిణీ చేస్తారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచనున్నారు. తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉండటంతో 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, గుండె, శ్వాస కోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతి లేదు. భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకురాకూడదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. పోలీసుశాఖ, అటవీశాఖ, టీటీడీ విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. తీర్థానికి వెళ్లే మార్గంలో సూచి బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని గోగర్భం డ్యామ్ సర్కిల్ నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తారు. ప్రైవేట్ వాహనాలకు అనుమతి ఉండదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని సహకరించాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేయడమైనది.

## వన్య ప్రాణుల దాహార్తి కోసం నీటివసతి ఏర్పాటు

చొరవ తీసుకున్న టీజీ ఎఫ్ డీసీ



జైపూర్, **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** ఎండలు మండి పోతున్న ఈ వేసవిలో అడవులు,ప్లాంటేషన్ లలో సంచరించే వన్య ప్రాణుల దాహం తీర్చ డానికి తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ (టీజీ ఎఫ్ డీసీ ) ఆధ్వర్యంలో నీరు నిల్వ ఉండేలా వసతి సౌకర్యం ఏర్పాటు చేశారు..వివరాల్లోకి వెళ్తే మంచిర్యాల రేంజ్ పరిధిలోని జైపూర్ మండలం ముదికుంట అటవీప్రాంతం లో టీజీ ఎఫ్ డీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్లాంటేషన్ లలో ఒక కాలువ లో ఒక చోట నీటి ఊటను ప్లాంటేషన్ వాచర్ శంకర్ గమనించారు.ఈ సమాచారం తెలిసిన వెంటనే టీజీ ఎఫ్ డీసీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ దీనికి ఒక కార్య రూపం దాల్చారు.గురువారం ప్లాంటేషన్ వాచర్ శంకర్,కొంత మంది కూలీల సహాయం తో జంతువులు తాగడానికి వీలుగా నీటి ఊట నీరు వృధాగా పోకుండా కొంత మేరకు మట్టి పూడిక తీయించి అడ్డు కట్ట వేయడం తో నీరు నిల్వ గా ఆగిపోయింది.ఈ సందర్భంగా ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మూగ జీవాలైన వన్య ప్రాణులు వేసవిలో తాగు నీరు దొరకక చాలా ఇబ్బందులు పడుతుంటాయని,వాటి

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



మంచిర్యాల, **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ 1 రాజీవ్ నగర్ లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్,మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్లా రమ్య,అధికారులతో కలిసి పారిశుధ్యం,అభివృద్ధి పనుల నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని,అంతర్గత రహదారులు,మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనలకు లోబడి త్వరగా ఇల్లు నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఇండ్ల నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.మురుగు కాలువ సమస్య, పట్టణ ఆరోగ్య ఉప కేంద్రంలో నెలకొన్న సమస్యలు,ఇంటి పైనుండి విద్యుత్ తీగలు వెళ్లడంతో నిర్మాణ పనులకు ఆటంకం కలుగుతుందని ప్రజలు జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజలకు త్రాగునీరు,వీధి దీపాలు,మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రవాణా శాఖ సమీక్షా సమావేశంలో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల



గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** ఈరోజు హైదరాబాద్ లోని అసెంబ్లీ కమిటీ హాల్లో రాష్ట్ర రావాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని గద్వాల నియోజకవర్గంలోని ≈జ రవాణా వ్యవస్థకు సంబందించిన వినతిపత్రం అందజేసి సమస్యలను మంత్రిగారికి వివరించడం జరిగింది దీనికి గాను మంత్రిగారు సానుకూలంగా స్పందించి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు గద్వాల ఎమ్మెల్యే మంత్రివర్యులకు సమస్యలు వివరిస్తూ గద్వాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ≈జ బస్సు రవాణా సౌకర్యాలు మెరుగు పర్చాలని, ప్రతి గ్రామానికి బస్టాండ్ లను నిర్మించి ప్రాథమిక సౌకర్యాలు ఏర్పార్చాలని, రాష్ట్రంలో కొత్తగా వచ్చే ఎలక్ట్రికల్ బస్సులను అధిక మొత్తంలో కేటాయించాలని, గద్వాలలో నూతన ఎలక్ట్రికల్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ నిర్మించాలని, గద్వాల బస్టాండ్ లో అన్ని మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకీ తీసుకురావాలని కోరారు.ఈకార్యక్రమంలోలి రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు మంత్రి జూపల్లి కృష్ణారావు గారు మంత్రి శ్రీమతి సీతక్క గారు మంత్రి వివేక్ వెంకటస్వామి గారు మేనేజింగ్ డైరెక్టర్ ఆర్టిసి మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ రవాణా ఐఏఎస్ వికాస్ రాజుగారు మరియు ఇతర రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## విబిజి రాంజీ బిల్లు ను రద్దు చేసి ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలి CPM డిమాండ్



గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** ఎటువంటి చర్చలు లేకుండా అప్రజాస్వామిక పద్ధతులలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజి రాంజీ బిల్లును వెంటనే రద్దుచేసి, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. బుధవారం ధరూర్ మండల కేంద్రంలో ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించి ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ఎటువంటి చర్చ జరపకుండా అఖిలపక్ష పార్టీలతో సంప్రదింపులు లేకుండా ప్రజల ఉపాధిని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రాంజీ బిల్లును వెంటనే రద్దుచేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ చట్టం రద్దు వల్ల ప్రజల ఉపాధికి భద్రత రద్దు అవుతుందని, దీనివల్ల మళ్లీ ప్రజలు వలస బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే బడ్జెట్లో కేటాయింపులలో కోతలు విధించారని దీనివల్ల కూలీలకు సకాలంలో కూలీ రాక ప్రజలకు ఉపాధి హామీ పైనే విరక్తి ఏర్పడే పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల వల్ల గ్రామీణ ప్రాంత ప్రజల ఉపాధి దెబ్బతిన్నదని దీనివల్ల ప్రజల ఆదాయ కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న కార్పొరేట్ శక్తులను విడిచిపెట్టి ఉపాధి కూలీలకు అని ప్రదేశాలలో ఫోటో క్యాప్చర్ కచ్చితం చేయడం ఏమిటని ప్రశ్నించారు.ధరూర్ మండల కేంద్రంలో పని చేస్తున్న ఉపాధి కూలీలకు 8 వారాలుగా కూలీ డబ్బులు అంద లేదని, పని ప్రదేశాలలో ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదని కన?

## డ్రైనేజీ పనులను పర్యవేక్షిస్తున్న వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్



గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు జమ్మలమడుగు కాలనీలో మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ గారు, కౌన్సిలర్ తో కలిసి పారిశుద్ధ కార్మికుల చేత శుభ్రపరచించారు.ఈ సందర్భంగా కాలువల్లో నిల్వ ఉన్న మురుగు నీరు సజావుగా ప్రవహించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అలాగే, కాలనీలో దోమల పెరుగుదల నివారణ కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని, రెగ్యులర్గా డ్రైనేజీ శుభ్రత పనులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు కూడా తమ ఇళ్ల వద్ద చెత్తను కాలువల్లో వేయకుండా శుభ్రత పాటించాలని విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రమైన వాతావరణం కోసం మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

## ఎస్సీ యాక్షన్ ప్లాన్ గడువు పొడిగింపు

గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26- మార్చ్ -26:** ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 పథకాల నమోదుకు గడువు ఏప్రిల్ 2 వరకు పొడిగించినట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నుషిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లాలో షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘాల ద్వారా అమలు చేస్తున్న 2025-26 సంవత్సరానికి సంబంధించిన పథకాల నమోదు గడువును ప్రభుత్వం 02-04-2026 వరకు పొడిగించినట్లు తెలిపారు.అర్హత కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ పథకాలలో భాగంగా బ్యాంక్ లింకేజ్ ఉన్న మరియు బ్యాంక్ లింకేజ్ లేని పథకాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.బ్యాంక్ లింకేజ్ ఉన్న పథకాలలో రవాణా విభాగానికి చెందిన రెండు చక్రాల వాహనాలు,మూడు చక్రాల గూడ్స్ మరియు ప్యాసింజర్ వాహనాలు,వ్యవసాయ రంగంలో అగ్రి డ్రోన్ సేవలు, అగ్రి మెషినరీ కామన్ హైరింగ్ సెంటర్లు, సోలార్ పంప్ సెట్లు మరియు ఇతర అనుబంధ వ్యవసాయ పథకాలు ఉన్నట్లు తెలిపారు.అలాగే పశుసంవర్థక రంగంలో పాడి పశు వులు,సెరికల్చర్ మరియు హార్టికల్చర్ పథకాలలో మల్బరీ సాగు,చౌకీ సెంటర్లు, కిసాన్ నర్సరీలు, కూరగాయలు,ఆయిల్ పామ్ పెంపకం వంటిఅవకాశాలుకల్పించబడుతున్నాయని తెలిపారు.బ్యాంక్ లింకేజ్ లేని పథకాలలో మైనర్ ఇరిగేషన్ ఽ ఎనర్జైజేషన్ కింద బోర్వెల్లకు సబ్మర్సిబుల్ పంప్ సెట్లు,పైప్లైన్ ఏర్పాట్లు, సర్వీస్ కనెక్షన్ ఛార్జీలు,అలాగే ఓఆర్సి లైనింగ్ వంటి సదుపాయాలు (రూ.1.50 లక్షల వరకు) అందించబడుతున్నాయని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తప్పనిసరిగా 02-04-2026 లోపు ఎస్సీ కార్పొరేషన్ అధికారిక ≈దివీమీా ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుతో పాటు అవసరమైన పత్రాల రెండు సెట్లు జిరాక్స్ కాపీలను సంబంధిత మండల కేంద్రాలలో సమర్పించాలన్నారు.